## పలు పంచాయతీల్లో గెలుపొందిన సిపిఐ అభ్యర్థులు


బోడ భీమానాయక్ (సిపిఐ) పడమటి తండా రూరల్ మండలం


చుందిరి సృజన (సిపిఐ) పల్లెగూడెం ఖమ్మం రూరల్ మండలం


బత్తుల వెంకటేశ్వర్లు (సిపిఐ) ఖమ్మం రూరల్ మండలం దారెడు


పుచ్చకాయల శ్రీదేవి (సిపిఐ) గూడూరుపాడు


ఈసం హన్మంతరావు (సిపిఐ) ఊటుకూరు కామేపల్లి మండలం


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

సోమవారం | 15 | డిసెంబర్ | 2025 పేజీలు : 7


# రెండవ విడతలోనూ కాంగ్రెస్ జోరు








### -పాలేరులో గట్టి పోటీనిచ్చిన బిఆర్ఎస్ కూటమి
### -కొత్తగూడెంలో సిపిఐ హవా
### -అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల్లో బిఆర్ఎస్‌కు కొంత సానుకూలత

**ప్రజాపక్షం/ ఖమ్మం :** గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండవ దశ పోలింగ్‌లోనూ కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగించింది. కీలకమైన పలు పంచాయతీలను కైవసం చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం నియోజక వర్గంలోని పాల్వంచ, చుంచుపల్లి మండలాల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకుని సిపిఐ తన సత్తాను చాటింది. కూనంనేని ప్రాతినిథ్యం వహిస్తున్న కొత్తగూడెంలో మేజర్ పంచాయతీలన్ని సిపిఐ కైవసం చేసుకుంది. పాలేరు నియోజక వర్గ పరిధిలోని ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నప్పటికీ ఇక్కడ సిపిఎం, బిఆర్ఎస్ కూటమి గట్టి పోటీనివ్వడమే కాకుండా గణనీయమైన స్థానాల్లో గెలుపు సాధించింది. తిరుమలాయపాలెం, రూరల్ మండలాల్లో మంచి ఫలితాలను సాధించింది. సిపిఎంతో జట్టు కట్టిన బిఆర్ఎస్ గట్టి పోటీనిచ్చింది. ఈ దఫా గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాజీ శాసన సభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపు కోసం గట్టి ప్రయత్నం చేశాడు. ముదిగొండ మండలంలో 25 గ్రామ పంచాయతీలకు గాను ఐదు గ్రామ పంచాయతీలను సిపిఎం గెలుచుకోగా మిగిలిన అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించింది.

మిగతా 2లో..

# రెండవ విడత ప్రశాంతం

### -ఓటు హక్కును వినియోగించుకున్న కూనంనేని, తాతా మధు తదితర ప్రముఖులు







**ప్రజాపక్షం/ ఖమ్మం :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఆదివారం ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగానే పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఖమ్మం జిల్లాలో ఎన్నికలు జరిగిన ఆరు మండలాల్లో అత్యధికంగా ఖమ్మం రూరల్ మండలంలో 93.76 శాతం పోల్ కాగా అతి తక్కువగా కామేపల్లి మండలంలో 87.03 శాతం పోలైంది. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అశ్వారావుపేట తదితర ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు విద్యానగర్ కాలనీలో ఓటు హక్కును వినియోగించుకోగా శాసనమండలి సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ పిండిప్రోలులో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఖమ్మం సిపి సునీల్ దత్ పలు సమస్యాత్మక గ్రామాల్లో పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుధమరావు నేలకొండపల్లి, ముదిగొండ, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో పలు కేంద్రాలను తనిఖీ చేశారు.

# కూనంనేని ఇలాకాలో ఎర్రదండు విజయ ఢంకా






















### - రెండు మండలాల్లో భారీగా సర్పంచ్ స్థానాలు కైవసం
### - వార్డుల్లోనూ కొనసాగిన విజయ పరంపర

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కూనంనేని సాంబశివరావు ఇలాకాలో ఎర్రదండు విజయఢంగా మోగించింది. గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని చుంచుపల్లి, పాల్వంచ మండలాల్లో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయితీ సర్పంచ్‌గా శాంతి శ్రీ ఏకగ్రీవంగా కాగా, 4 ఇంక్లైన్ సర్పంచ్‌గా అజ్మీరా సింధు, బాబు క్యాంపు సర్చంచ్‌గా నూనావత్ కుమారి, గౌతంపూర్ సర్పంచ్‌గా సపావత్ కళ్యాణి,, పెనుబల్లి సర్పంచ్‌గా రెడ్డి సుజాత, పెనగడప సర్పంచ్‌గా కారం సీతారాములు, రామాంజనేయ కాలనీ సర్పంచ్ గా తాగోరి సరిత, ప్రశాంతినగర్ సర్పంచ్‌గా వాడే రాములు సమీప అభ్యర్థులుపై భారీ విజయం సాధించారు. అదే విధంగా పాల్వంచ మండలంలో

మిగతా 2లో..

# రెండవ విడతలోనూ కాంగ్రెస్ జోరు

(మొదటిపేజీ తరువాయి)

ముదిగొండలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మరోసారి తన పట్టు నిలుపుకున్నారు. ఖమ్మం రూరల్ మండలంలో సిపిఐ ఐదు గ్రామ పంచాయతీలను గెలుచుకోగా కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామ పంచాయతీని సిపిఐ కైవసం చేసుకుంది. కూసుమంచి మండల కేంద్ర పంచాయతీని కాంగ్రెస్ గెలుచుకోగా మండల కేంద్రమైన ముదిగొండ పంచాయతీని సిపిఎం గెలుచుకుంది. తిరుమలాయపాలెంలో మేజర్ పంచాయతీ అయిన పిండిప్రోలును సిపిఎం కైవసం చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్నికలు జరిగిన కొత్తగూడెం నియోజక వర్గంలోని చుంచుపల్లి మండలంలో మెజార్టీ స్థానాలను గెలుచుకుని సిపిఐ సత్తా చాటింది. పాల్వంచ మండలంలోనూ సిపిఐ కాంగ్రెస్‌తో పోటా పోటీగా మెజార్టీ పంచాయతీలను గెలుచుకుని తన సత్తా చాటింది. రామాంజనేయ కాలనీ, విద్యా నగర్ కాలనీ, బాబు క్యాంపు ఏరియా గ్రామ పంచాయతీలను భారీ మెజార్టీతో గెలుచుకుంది. చంద్రుగొండ మండలంలోని సీతాయిగూడెం గ్రామ పంచాయతీని సిపిఐ కైవసం చేసుకుంది. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ పై చేయి సాధించినప్పటికీ రెండవ దఫాలో విపక్షాలు పలు చోట్ల కాంగ్రెస్‌కు గట్టి పోటీ నిచ్చాయి. నేలకొండపల్లి మండలంలో మొత్తం 32 పంచాయతీలకు గాను కాంగ్రెస్ పార్టీ 20 గ్రామ పంచాయతీలు, బిఆర్‌ఎస్ 6, సిపిఎం 2, టిడిపి 1, ఇతరులు రెండు స్థానాల్లో విజయం సాధించారు. కూసుమంచి మండలంలో 41 గ్రామ పంచాయతీలకు గాను కాంగ్రెస్ 28, బిఆర్‌ఎస్ 9 గెలుచుకోగా మరో నాలుగింటి ఫలితాలు రావాల్సి ఉంది. ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు స్థానాన్ని పడమటి తండా స్థానాల్లో సిపిఐ విజయం సాధించింది. ఇంతకు ముందు పల్లెగూడెం, దారేడు గ్రామ పంచాయతీలను ఏకగ్రీవంగా గెలుచుకుంది. మొత్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

## పాల్వంచ మండలంలో సిపిఐ సర్పంచ్‌లు


మాలోత్ అనూష, రంగాపురం, పాల్వంచ


వట్టం బాబురావు, కారెగట్టు, పాల్వంచ


బానోత్ లక్ష్మి, మందెరికలపాడు, పాల్వంచ


భూక్యా మంజుల, లక్ష్మి దేవిపల్లి (ఎస్), పాల్వంచ


భూక్యా ఝాన్సీ, బిక్కుతండా, పాల్వంచ


బానోత్ రవి, సంగెం, పాల్వంచ


జి. రమేష్, తవిసెలగూడెం, పాల్వంచ


కురసం రాములు, రేగులగూడెం కాలనీ, పాల్వంచ


వజ్జా కృష్ణవేణి, పునుకుల, పాల్వంచ


తేజావత్ వినోద్‌కుమార్, నాగారం కాలనీ, పాల్వంచ


బోజం నిషారాణి, రెడ్డిగూడెం, ప్రభాత్ నగర్ కాలనీ, పాల్వంచ


పిట్టల రామలక్ష్మయ్య, సీతాయిగూడెం, చంద్రుగొండ మండలం


తేజావత్ లక్ష్మీ ఇల్లందులపాడు తండా పాల్వంచ మం.

# సత్తా చాటిన సిపిఐ

- ముందంజలో కాంగ్రెస్
- ప్రభావం చూపని బిఆర్‌ఎస్
- ఒక్క స్థానంతో సరి.
- పట్టు నిలబెట్టుకొన్న సిపిఎం

**ప్రజాపక్షం/పాల్వంచ :** మండలంలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులు సత్తా చాటారు. ఏకపక్షంగా సాగిన కారెగట్టు పంచాయితీలో మొత్తం ఎనమిదిలో ఏడు వార్డులను గెలుచుకోగా మూడవ వార్డులో కాంగ్రెస్, సిపిఐ బలపరిచిన వారికి సమాన ఓట్లు వచ్చాయి. దీనితో కాంగ్రెస్ అభ్యర్థిని విజయం వరించినది. సర్పంచ్ వట్టం బాబూరావు ప్రత్యర్థి పై 156 ఓట్ల మెజారితోతో విజయం సాధించారు. గ్రామంలో క్లీన్ స్వీప్ తృటిలో చేజార్చుకొన్నది. కాగా మల్లారం గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన కొర్సా విజయ సమీప అభ్యర్థి పాయం నాగమణిపై 190 ఓట్లతో గెలిచారు. సత్యనారాయణపురం (మొండికట్ట)లో హోరాహోరీగా సాగిన ఫైట్‌లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిపై బిఆర్‌ఎస్ బలపరిచిన జర్పుల సంధ్య 22 ఓట్లతో జయ కేతనం ఎగురవేసింది. చంద్రాలగూడెం, బంజెర, లక్ష్మిదేవిపల్లి ( యు ) ఉల్వనూర్, కిన్నెరసాని, యానంబైల్, పాయకారి యానంబైల్, నాగారం, పాయకారి యానంబైల్, కొత్త సూరారం, పాత సూరారం, పంచాయితీలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు పాగావేశారు. సిపిఐ బలపరిచిన అభ్యర్థులు రంగాపురంలో మాలోత్ అనూష తన సమీప అభ్యర్థిపై 027 ఓట్లు , లక్ష్మిదేవిపల్లి భూక్యా మంజుల సమీప అభ్యర్థి పై 162 ఓట్లు, మందెరికలపాడులో బానోత్ లక్ష్మి 63 ఓట్లు తో విజయం సాధించారు. నాగారం కాలనితేజావత్ వినోద్ కుమార్, దంతెలబోర ఎస్‌సి కాలని సోడె వెంకట రమణ, పునుకుల వజ్జా క్రిష్ణవేణి, ప్రభాత్ నగర్ భోజా నిషారాణిలు జయకేతనం ఎగురవేశారు. కాగా రేగులగూడెం పంచాయితీలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి తన సమీప అభ్యర్థి కన్నా ఒక్క ఓటు మెజారిటీ రాగా రీకౌంటింగ్‌కు వెళ్ళారు. దీనితో ఇద్దరికి సమాన ఓట్లు రాగా అధికారులు టాస్ వేశారు. దీనితో సిపిఐ బలపరిచిన కురసం రాములును విజయం వరించినది. నారాయణరావుపేటలో స్వతంత్ర అభ్యర్థి బండా సరస్వతి, కేశవాపురంలో బానోత్ శ్రీదేవి,సోములగూడెం గ్రామ పంచాయితీలో ఉమ్మడి అభ్యర్థి కేలోత్ సునీత, దంతెలబోర, బంద్రుగొండ గ్రామాలలో సిపిఎం బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. సంగం బానోత్ రవి, , తవిశలగూడెం జి. రమేష్, , ఇల్లందులపాడుతండా తేజావత్ లక్ష్మిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరంతా సిపిఐ బలపరిచిన అభ్యర్థులే . దీనితో మండలంలో సిపిఐ సత్తా చాటింది. కాగా నాగారం గ్రామంలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులు 10లో 8 వార్డులు గెలుచుకొన్నప్పటికి సర్పంచ్‌ను కోల్పోవటం విశేషం.

# గూడూరుపాడులో సిపిఐ ఘన విజయం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** గూడూరుపాడులో మరోసారి సిపిఐ తన సత్తాను చాటింది. ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడులో సిపిఐ అభ్యర్థిగా బరిలో దిగిన పుచ్చకాయల శ్రీదేవి విజయం సాధించారు. గతంలోనూ ఈ పంచాయతీ సిపిఐ గెలుచుకోగా మరో దఫా సిపిఐ విజయ ఢంకా మోగించింది. పడమటి తండాలోనూ సిపిఐ అభ్యర్థి భీమా నాయక్ విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ సిపిఐకి మద్దతుగా నిలిచింది. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో సిపిఐకి చెందిన సృజన విజయం సాధించారు. దారెడులో బత్తుల వెంకటేశ్వర్లు విజయం సాధించారు. స్వల్ప తేడాతో మూడు గ్రామ పంచాయతీలను సిపిఐ కోల్పోయింది.

### కూనంనేని ఇలాకాలో

# ఎర్రదండు విజయ ఢంకా

(మొదటిపేజీ తరువాయి)

4 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా రేగులుగూడెం సర్పంచ్‌గా కుర్సం రాములు, మందెరకలపాడు సర్పంచ్‌గా బాణోత్ లక్ష్మి , కారెగట్టు సర్పంచ్‌గా వట్టం బాబూరావు, పునుకుల సర్పంచ్‌గా వజ్జా కృష్ణవేణి, ప్రబాత్ నగర్ సర్పంచ్‌గా బోజన్ నిషారాణి, లక్ష్మి దేవిపల్లి ఎస్ సర్పంచ్‌గా భూక్యా మంజుల, నాగారం కాలనీ సర్పంచ్‌గా తేజావత్ వినోద్ కుమార్, దంతెలబోర ఎస్‌సి కాలనీ సర్పంచ్ గా సోదె వెంకట రమణలు 9 స్థానాల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో పెద్దఎత్తున సంబురాలు జరుగుతున్నాయి. సిపిఐ శ్రేణులు ఎర్రజెండాలతో ర్యాలీలు నిర్వహించారు.

### ప్రత్యర్థులకు చుక్కలు చూపించిన ఎర్రసైన్యం...

గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న అనూహ్య పరిణామాలతో ఒంటరి పోరుకు సిద్దపడ్డ సిపిఐ అవాకులు చెవాకులు పేలిన వారికి చుక్కలు చూపించింది. పోటీ చేసిన ప్రతీ స్థానంలో అగ్రభాగన నిలిచింది. డబ్బు, మద్యం ఎరవేసి ఓటర్లను ప్రలోబాలకు గురిచేసేందుకు ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు సారథ్యం,జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా నేతృత్వంలో నియోజకర్గంలో తిరుగులేని శక్తిగా నిలిచింది. కమ్యూనిస్టులదేముందిలే అంటూ నోళ్లు పారేసుకున్న వారి నోళ్లు వెల్లబెట్టేలా దిమ్మతిరిగే సమాధానం చెప్పింది.

## ఖమ్మంరూరల్ సర్పంచ్‌లు వీరే...

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** 1)పల్లెగూడెంచుండూరి సృజన(సిపిఐఏకగ్రీవం),2) దారేడుబత్తుల వెంకటేశ్వర్లు(సిపిఐఏకగ్రీవం),3) కస్నాతండాపాపనాయక్(కాంగ్రెస్286),4 ) పోలేపల్లి బత్తిని మహేష్(కాంగ్రెస్88), 5) తీర్థాలశైలజాశివశంకర్(బిఆర్ఎస్‌మెజార్టీ156), 6) ఆరెకోడు ఆరెంపులరమాదేవి(సిపిఎం110),7) కొండాపురందాసరి పద్మ(బిఆర్ఎస్‌మెజార్టీ 72), 8) గూడూరుపాడుపుచ్చకాయల శ్రీదేవికమలాకర్(సిపిఐమెజార్టీ13), 9)తనగంపాడు అశ్వినిరాందాస్(కాంగ్రెస్‌మెజార్టీ125), 10) పోలిశెట్టిగూడెంజాన్‌రెడ్డి(కాంగ్రెస్‌మెజార్టీ600), 11) ఆరెంపులబండి సతీష్(కాంగ్రెస్‌మెజార్టీ750) ,12) చింతపల్లిఆరెంపుల మరియమ్మ(బిఆర్ఎస్‌మెజార్టీ72), 13) గోళ్లపాడుగుండు శ్రావణి(బిఆర్ఎస్‌మెజార్టీ22), 14) పొన్నెకల్లుకోటి శ్రీనివాసరావు(సిపిఎంమెజార్టీ510), 15) ఎంవీ,వెంకటాయపాలెంవేగినాటి విజయ్(సిపిఎంమెజార్టీ814), 16)పడమటితండా బోడ భీమా(సిపిఐమెజార్టీ226), 17) కామంచికల్‌బొప్పి ప్రభాకర్(బిఆర్ఎస్‌మెజార్టీ109), 18) కాచిరాజుగూడెంమాళోతే హరి(సిపిఎంమెజార్టీ130),19) తల్లంపాడు అంబేద్కర్(కాంగ్రెస్‌మెజార్టీ256) 20) ఆరెకోడుతండాగుగులోతు మంగమ్మ(కాంగ్రెస్‌మెజార్టీ90), 21), మంగళగూడెంమేకల సత్యనారాయణ(కాంగ్రెస్‌మెజార్టీ186)

## నేలకొండపల్లి మండలంలోని సర్పంచ్‌లు వీరే..








**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండలంలో ఆదివారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల లెక్కింపు ఫలితాలలో అధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 32 గ్రామ పంచాయతీలలో మూడు ఏకగ్రీవం కాగా మిగిలిన 29 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ 17, బిఆర్ఎస్ 7, సిపిఎం 2, ఇండిపెండెంట్లు 3 గ్రామ పంచాయతీలు గెలుచుకున్నారు. ఏకగ్రీవమైన మూడు పంచాయతీలు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందినవే కావడం గమనార్హం. మండలంలో కొత్త సర్పంచ్ ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి శీలం వెంకటలక్ష్మి (బిఆర్ఎస్), ముజ్జుగూడెం బొడ్డు వసంత (కాంగ్రెస్ ), చెరువుమాదారం అమరగాని యల్లయ్య (బిఆర్ఎస్), కొత్తకొత్తూరు మాలోతు కళావతి (కాంగ్రెస్), చెన్నారం బట్టపోతుల నాగమణి (కాంగ్రెస్ ), కొంగర మల్లెంపూడి కృష్ణకుమారి (ఇండిపెండెంట్), రామచంద్రాపురం దుద్దేల పవన్ (కాంగ్రెస్), రాజారాంపేట రాయపూడి రామారావు (కాంగ్రెస్), ఆరెగూడెం వద్దే విశాల (ఇండిపెండెంట్) గువ్వలగూడెం రావెళ్ల జ్యోతి (కాంగ్రెస్), తిరుమలాపురంతండా కమదన ప్రవీణ్ (బిఆర్ఎస్) అమ్మగూడెం పొట్ట లక్ష్మి (ఇండిపెండెంట్), రాజేశ్వరపురం దండా రంగయ్య (బిఆర్ఎస్), సదాశివపురం పాలపాటి సురేష్ (కాంగ్రెస్), కొనాయిగూడెం కోటి సైదారెడ్డి (బిఆర్ఎస్), ముఠాపురం ఏలూరు రామారావు (సిపిఎం), అనాసాగరం బొడ్డు రాంబాబు (సిపిఎం), భైరవునిపల్లి గుండపనేని లక్ష్మణరావు (కాంగ్రెస్), రాయగూడెం బోయిన వేణు (కాంగ్రెస్), కొరట్లగూడెం కొత్తపల్లి త్రివేణి (కాంగ్రెస్), సుర్దేపల్లి గరిడేపల్లి సుజాత (కాంగ్రెస్), బుద్ధారం మేళ్లచెరువు సత్యం (కాంగ్రెస్), శంకరగిరితండా ధరావత్ సరోజినీ (బిఆర్ఎస్), బోదులబండ కట్టెకోల నాగార్జున (కాంగ్రెస్), పైనంపల్లి కుక్కల నరేష్ కాంగ్రెస్), నాచేపల్లి మౌనిక (కాంగ్రెస్), అప్పలనరసింహపురం మన్నే రాజేశ్వరి (కాంగ్రెస్), మండ్రాజుపల్లి లావూరి కోటేశ్వరరావు (కాంగ్రెస్), మంగాపురంతండా ధీరావత్ అశోకరాణి (కాంగ్రెస్) గెలుపొందారు. అలాగే, ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఆచార్ల గూడెం కొలిక పొంగు ఉప్పలమ్మ (కాంగ్రెస్), అజయ్ తండా తేజవత్ శివాజీ(కాంగ్రెస్), కట్టుకాచారం నెల్లూరీ మోహన్ రావు (కాంగ్రెస్)లు ఉన్నారు.

# రైల్వే మూడో లైన్ భూ నిర్వాసితుల పరిహారంలో గోల్‌మాల్..!

**- మధిరలో రాయల్ లాడ్జి భవనంలో నలుగురు వాటాదారులకుగాను ముగ్గురికే పరిహారం.. ఒకరికి అన్యాయం**




**- రూ.68లక్షల నష్టపరిహారంలో అధికారుల చేతివాటం ఎంత..?**
**- అధికారులు కావాలనే ముగ్గురికి పరిహారం ఇచ్చి ఒకరిని విస్మరించారా..!**
**- అధికారులు చుట్టూ తిరుగుతున్నా అందని పరిహారం**
**- సర్వే చేసిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనం**
**- రాయల్ లాడ్జి భవనం కూల్చి వేయాలంటూ బాధిత కుటుంబానికి నోటీసులు**
**- ఆవేదనతో భర్త గుండెపోటుతో మృతి**
**- తల్లీకొడుకు న్యాయం కోసం పోరాటం**

**ప్రజాపక్షం/మధిర :** మధిర పట్టణంలోని రైల్వే మూడవ లైన్ నిర్మాణం కోసం చేపట్టిన భూ సర్వేలో 12418, 12417/1 ఇంటి నెంబర్లు కలిగిన భవనానికి అధికారులు సర్వే చేసి రూ.68లక్షలు నష్టపరిహారం చెల్లించగా అది కేవలం ముగ్గురికి అందించిన వైనం మధిర మున్సిపాల్టీలో వెలుగు చూసింది. గత కొంతకాలంగా రైల్వే మూడో లైన్ నిర్మాణ పనుల్లో భాగంగా భూ నిర్వాసితులకు రైల్వే శాఖ ఇచ్చిన పరిహారంలో నలుగురికి అందాల్సిన పరిహారం కేవలం ఇంటి నెంబర్లు మార్పు చేసి ముగ్గురే పొందారు. మొత్తం రాయల్ లాడ్జి భవనం స్థలం 190 గజాలు ఉండగా స్థలం 63గజాలు రైల్వే శాఖ తీసుకోగా దాని పరిహారం 63గజాలకు గాను రూ.31లక్షలు ఇచ్చారు. ఇదే సర్వే నెంబర్లు రాయల్ లాడ్జి పేరుతో ఉన్న భవనంలో చింతల ప్రసాద్, చింతల గోపాల్, చింతల శ్రీను, బిల్లకంటి నాగేశ్వరరావు వాటాదారులుగా రిజిస్ట్రేషన్ పొంది ఉన్నారు. కాగా 190 గజాల్లో 63 గజాలు పోగా 127 గజాల్లో ఉన్న భవనం కూల్చి వేతకు రూ.68 లక్షలు నష్టపరిహారం అందించారు. అయితే ఈ నష్టపరిహారంలోని 21గజాలకు నష్టపరిహారం రావాల్సి ఉండగా సంబంధిత అధికారులు రూ.68లక్షల్లో నాల్గొవ వాటాదారుడైన నాగేశ్వరరావుకు ఇవ్వకుండా కేవలం ముగ్గురికి ఇచ్చారు. నాల్గొవ వాటాదారుడైన నాగేశ్వరరావు ఈ విషయంపై అనేకసార్లు అధికారులు చుట్టూ తిరిగినా పట్టించుకోకపోవటంతో ఆవేదన చెంది గుండెపోటుతో ఇటీవల కాలంలో మృతి చెందారు. తదనంతరం నాగేశ్వరరావు భార్య లక్ష్మి, కొడుకు వెంకటేశ్వర్లు అధికారులకు న్యాయం చేయండి మాకు నష్టపరిహారం అందించండి అని వేడుకుంటున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నష్టపరిహారం విషయంలో తాత్సారం చేస్తున్నారని బాధితులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంపై జిల్లా ఆర్‌డిఓకి, హెచ్‌ఆర్‌సికి ఫిర్యాదు చేయగా వారు అధికారులకు నోటీసులు జారీ చేసినప్పటికీ కిందిస్థాయి అధికారులు సర్వే చేసి వాస్తవాలను ఉన్నతాధికారులకు గత సంవత్సరం నుండి పంపించకుండా తాత్సారం చేస్తున్నారు. 21గజాలకు రిజిస్ట్రేషన్ చేసుకుని గత 30 సంవత్సరాలుగా మున్సిపాల్టీకి ఇంటి పన్ను చెల్లిస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యానికి కారణం రూ.68లక్షల నష్టపరిహారం అందించటంలో అధికారుల చేతివాటం చూపించినట్లు విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముగ్గురు వాటాదారుల్లో ఒక వాటాదారుడు న్యాయవాది కావడంతో అతనికి భయపడి నష్టపరిహారం నలుగురికి చెందాల్సి ఉండగా ముగ్గురికే ఇచ్చినట్లు బాధితులు వాపోతున్నారు. న్యాయవాది కావాలనే మా కుటుంబానికి అన్యాయం చేస్తున్నాడని నా భర్త చనిపోయిన కనికరం చూపకుండా మాకు రావాల్సిన నష్టపరిహారం ఇవ్వకుండా ముగ్గురే కాజేశారని, ఈ రెండు గదులే మాకు జీవనాధారమని కన్నీరు మున్నీరుగా భార్య లక్ష్మి విలపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలుగచేసుకుని మాకు న్యాయంగా రావాల్సిన నష్టపరిహారం అందించాలని, లేనిపక్షంలో ఆత్మహత్యలే మాకు శరణ్యమని బాధితులు వేడుకుంటున్నారు.

# మధిరలో కాసం ఫ్యాషన్స్ షోరూం ప్రారంభం

**- అలరించిన ప్రముఖ సినీ తార అనసూర్య భరద్వాజ్**





**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలో కాసం ఫ్యాషన్స్ 23వ స్టోర్‌ను ప్రముఖ సీని తార, యాంకర్ అనసూర్య భరద్వాజ్ ఆదివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునాతన కలెక్షన్స్‌తో నిత్య నూతన వెరైటీలతో కాసం ఫ్యాషన్స్ పేరు గాంచిందని అన్నారు. ఈ స్టోర్‌ను మధిరలో ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా అనసూర్య భరద్వాజ్ కాసం ఫ్యాషన్స్‌లోని లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంత కలియ తిరిగి సందడి చేశారు. మధిర చుట్టూ పక్కల ప్రాంత వాసులు షాపింగ్ కాసం ఫ్యాషన్స్‌లో చేయాలని అన్నారు. కాసం షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 5 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటి వరకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లో 23 స్టోర్స్ ప్రారంభించామని అన్నారు. మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. ఆధునాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. తొలుత సినీనటి అనసూర్య భరద్వాజ్‌ను చూడటానికి ఉదయం నుండి అభిమానులు పరిసర ప్రాంత యువతీ, యువకులు బారులు తీరారు. ముందుగా డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి, మల్లు నందిని ముఖ్యఅతిధిగా హాజరై కాసం ఫ్యాషన్స్ షోరూమ్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మధిరలో కాసం ఫ్యాషన్స్ షోరూమ్ ప్రారంభించటం ఎంతో అభినందనీయమని అన్నారు. యువతి యువకులు కేరింతలతో కాసం షాపింగ్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.

# పసుమర్తిని పరామర్శించిన సండ్ర



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ కాలనీకి చెందిన పసుమర్తి కృష్ణ రావు ఇటీవల హార్ట్‌కు స్టెంట్ వేయించుకుని వారి నివాసానికి రాగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, వారి ఆరోగ్య స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయంలో సర్పంచ్ జవ్వాజి అశ్విని దంపతుల పూజలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం తాటిపూడి గ్రామ సర్పంచ్‌గా గెలిచిన తర్వాత సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు దంపతులు ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లోని నెమలి శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అర్చకులు వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తాతా నిర్మల, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపల్లి శ్రీనివాసరావుకు సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావును ఆదివారం సిరిపురంలో బానోతు మంజుల మదన్‌లాల్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మంజుల మదన్‌లాల్ మాట్లాడుతూ కూటమి సభ్యులతో కలిసి విజయం సాధించిన బిఆర్ఎస్ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావుకు, వార్డు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామినేని శ్రీనివాసరావు, కొత్తా వెంకటేశ్వరరావు, అయినాల కనకరత్నం, మేదరమెట్ల రాము, తన్నీరు జ్యోతి, గుజ్జర్లపూడి దేవరాజు, పారుపల్లి నాగం, దొంతెబోయిన చింతయ్య, మదుపల్లి కృష్ణ, నల్లగొండ నాని, కారుకొండ బోసు, బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తుకు ఓటెయ్యండి

**సర్పంచ్ అభ్యర్థిని కణసాని కమల**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఈనెల 17న జరగనున్న పంచాయతీ ఎన్నికలలో ఉంగరం గుర్తుపై ఓటేసి తనను అత్యదిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు గంగారం సర్పంచ్ అభ్యర్థిని కణసాని కమల. గత వారం రోజులుగా గంగారంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తన ను ఉంగరం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గంగారం గ్రామాన్ని అభివృద్ధిలో ముందుంచుతానని, అందరినీ కలుపుకుంటూ, అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేస్తూ పెద్దల సలహాలు, సూచనలతో ముందుకు సాగుతానంటున్నారు.

# నేతాజీని అభినందించిన మల్లు నందిని



**ప్రజాపక్షం/చింతకాని :** నేరడ సర్పంచ్ గా ఎన్నికైన దూసరి నేతాజీ ఆదివారం డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని విక్రమార్కను కలిసి సన్మానించారు. మధిర క్యాంపు కార్యాలయంలో నూతన పాలక వర్గ సభ్యులను నందిని విక్రమార్క శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నందిని విక్రమార్క మాట్లాడుతూ నేరడ పంచాయతీని రాష్ట్రంలో మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలని, పంచాయతీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట బాలేష్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మంకెన నాగేశ్వరరావు, నాయకులు ఆలస్యం వెంకయ్య, నున్న నాగయ్య, కందిమల్ల పానకాలు, వంకాయలపాటి మాధవరావు, జి వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి

**మాజీ ఎమ్మెల్యే కొండబాల**




**ప్రజాపక్షం/చింతకాని :** గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు పేర్కొన్నారు. చింతకాని గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన కిలారు మనోహర్ బాబు గ్రామస్థులతో కలిసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కొండబాల మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పని చేస్తే ప్రజలే తిరిగి మనల్ని గెలిపిస్తారని అభివృద్ధే ఎజెండాగా పనిచేయాలని సూచించారు. అనంతరం నూతన సర్పంచ్‌తో పాటు వార్డు మెంబర్లను, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన పలువురు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు ,గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నిజాలు తెలుసుకో తాతా



**-మీరే దాడి చేసి సిపిఐపై విమర్శలా**
**-మాది అభివృద్ధి బాట : దండి సురేష్**
**-కొదుమూరులో బాధిత కుటుంబాలను పరామర్శించిన సిపిఐ నేతలు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు నిజాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సూచించారు. దొంగే దొంగ అన్న చందంగా సిపిఎం, బిఆర్ఎస్ కార్యకర్తలే సిపిఐ కార్యకర్తల ఇండ్లపై దాడి చేసి తిరిగి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేతృత్వంలో సిపిఐ ప్రతినిధి బృందం చింతకాని మండలం కోదుమూరు గ్రామంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ సిపిఎం, బిఆర్ఎస్ కూటమి సిపిఐపై విజయం సాధించిన అనంతరం నక్కనబోయిన సుజాత, పరిభూషణాచారి, ఉద్దిని తిరపయ్య, బరిగల ఉపేందర్ తదితరుల ఇండ్లపై దాడి చేశారని ఆయన తెలిపారు. సిపిఐకి మాజీ సర్పంచ్ నక్కనబోయిన సుజాత ఇంటిపై దాడి చేయడంతో పాటు మొన్నటి ఎన్నికల్లో సిపిఐ పక్షాన పోటీ చేసిన అభ్యర్థి కుమారునిపై సైతం దాడి చేశారని ఆయన తెలిపారు. వాస్తవాలు ఇలా ఉండగా సిపిఎం, బిఆర్ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారని ఆయన తెలిపారు. సిపిఐ పాలనలోనే కోదుమూరు గ్రామం అభివృద్ధి చెందిందని నాడు పువ్వాడ నాగేశ్వరరావు శాసన సభ్యునిగా అన్ని వైపులా గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించారని ఆయన తెలిపారు. రెండు దశాబ్దాల పాటు సిపిఐ సర్పంచ్‌గా, రెండుసార్లు ఎంపిటిసిగా కొనసాగిన కోదుమూరులో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని సిపిఐ కృషితోనే ఎత్తిపోతల పథకం గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణం జరిగిందని సిపిఐ ఎప్పుడు గ్రామాల్లో ప్రశాంతతనే కోరుకుంటుందని అది మరిచి తాతా మధు బృందం ఇష్టానుసారంగా మాట్లాడటం వారి తెలియని తనానికి నిదర్శనమన్నారు. గెలుపొందిన మరుసటి రోజే కాంగ్రెస్‌కు చెందిన పెంట్యాల అప్పారావు వ్యవసాయ మోటార్లను తగలబెట్టారని కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఈ విషయాలు తాతా మధుకు తెలియవా అని సురేష్ ప్రశ్నించారు. రాళ్ల దాడితో బీభత్సం సృష్టించి తిరిగి విమర్శలు చేయడం బిఆర్ఎస్ నేతలకే చెల్లిందని ఆయన అన్నారు. పాతర్లపాడు గ్రామంలో సిపిఐ సిపిఎంకు మద్దతు నిచ్చిందని ఒక వార్డులో విజయం సాధించిందని ఆ విషయాన్ని గుర్తెరగాలన్నారు. అసత్య ప్రచారాలను మానుకోని గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సురేష్ కోరారు. ప్రతినిధి బృందంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు పెంట్యాల అప్పారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కూచిపూడి రవి, నాయకులు వెంకటేశ్వరరావు, నక్కనబోయిన కృష్ణ, గోవిందరావు, చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, నారపోగు నాగార్జున, కోటగిరి చారి, నక్కనబోయిన శ్రీను, కొండలు, నాగభూషణం, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**ప్రజాపక్షం/ తల్లాడ :** ఈ నెల మూడో విడత 17వ తేదీన జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తల్లాడ మండలం పాతపినపాక, రెడ్డిగూడెం, తల్లాడ నారాయణపురం, మల్లారం, అన్నారుగూడెం గ్రామాల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ బలపర్చిన గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిలు, వార్డు మెంబర్ల వారి గుర్తుపై గ్రామ ప్రజలు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజల ఆదుకుటుందని, ఈ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరడం జరిగింది. మండలంలో పలు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని ఎమ్మెల్యే రాగమయి వివరించారు. ఈ కార్యక్రమంలో పాతపినపాక సర్పంచ్ అభ్యర్థి గుర్రం శ్రీను, రెడ్డిగూడెం అభ్యర్థి మోదుగు తిరుమలరావు, తల్లాడ అభ్యర్థి రఘుపతిరెడ్డి, మల్లారం అభ్యర్థి కటికి కిరణ్, వివిధ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు నాయకులు పాల్గొన్నారు.



# అంతు చిక్కని ఓటరు నాడి..!



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు 17వ తేదీన జరుగునున్నాయి. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీలు ఇంటింటి ప్రచారంలో భాగంగా అభ్యర్థులు అడిగిన వారందరికీ మీకే వేస్తాం తప్పనిసరిగా వేస్తాం అనే మాట అందరికీ అంటున్నారు. ఈ విషయమై ఓటు ఎవరికి వేస్తారు ఏమో అని అభ్యర్థుల్లో చర్చలు మొదలైనవి. గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో ఎత్తుకు పై ఎత్తు ప్రణాళిక చేసుకొని వెళుతుండటంతో అభ్యర్థులు ప్రచారం చేసుకుంటున్నారు. అభ్యర్థులు మధ్య వ్యక్తుల ద్వారా ఓటర్ల జాబితాతో తయారు చేసుకుని ఓటును అభ్యర్థిస్తున్నారు గెలిచిన తర్వాత ఐదేళ్లపాటు హామీలు గుప్పిస్తూ ఇచ్చిన హామీలు అమలకు ప్రణాళికలు కూడా ఇంటింటి ప్రచారంలో చూపిస్తుండడంతో ప్రధానంగా యువత మహిళల ఓటు మండలంలో కీలక కానుంది వారిని ఆకట్టుకునేందుకు ప్రత్యేక ఒక బృందాలను ఏర్పాటు చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎవరు ఓటు వేస్తారు అర్థం కాని పరిస్థితుల్లో అభ్యర్థులున్నారు. ఈ ఎన్నికలలో గెలుపు కన్నా వారి మనసు గెలవడం ఎంత కష్టమో అభ్యర్థులకు ప్రత్యక్షంగా అర్థమవుతుంది. అభ్యర్థుల్లో దడ దడ బుధవారం మూడో విడత జరిగే ఎన్నికలకు గాను అభ్యర్థుల్లో అప్పుడే క్లబ్ డబ్ దడ దడ ఏర్పడింది. మండలంలో అధికార పార్టీ అధికంగా గ్రామ పంచాయతీలు చేజేక్కించుకునే పక్కా ప్రణాళిక ఉండగా మరో పక్క ప్రతిపక్షం కూడా ఎత్తుకుపోయేత్తు సిద్ధంగా ఉంది. ఓటర్‌ను ఆకర్షించే ప్రయత్నాలు పలు రకాలుగా అభ్యర్థులు చేస్తున్నారు ఎవరికి ఏం చేస్తారో ఏమో మరి మనసుల్లో ఉంది. రాత్రంతా జాతర గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా బృందాలు వారిగా రాత్రంతా జాగారం చేస్తున్నారు. గత కొద్దిరోజుల నుంచి గ్రామాల్లో సుక్క ముక్క మందు విందు జోరు జోరుగా సాగుతుంది. నగదు డంప్ అభ్యర్థులు గ్రామాల్లో అభ్యర్థులు ఇండ్లలో కాకుండా పొలాల్లో మిత్రుల గృహాల్లో నగదును చేసి ఉంచినట్లు చర్చలు కొనసాగుతున్నాయి. మరో కొందరి కి ఫోన్ పే నెంబర్ ల ద్వారా వెళ్తున్నాయి. అధికార పార్టీ ఎంత ఇస్తే ప్రతిపక్షం కూడా అంతే ఇస్తామంటూ సిద్ధమవుతున్నారు. మరి కొన్ని గ్రామాలలో ఉప సర్పంచ్ పదవులపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్పంచ్ ఓటులో ఎంత ఖర్చుయింది కాదు గెలుపే లక్ష్యంగా పెట్టుకొని సర్పంచ్ పదవులు దక్కించుకునేందుకు నానా గడ్డి కరుస్తున్నారు. జనరల్ స్థానాల్లో అధికంగా పోటా పోటీగా హోరాహోరీగా నువ్వా నేనా అన్నట్లు ఖర్చులో ప్రచారంలో వెనకాడడం లేదు.

## తల్లాడలో చిన్నబ్బాయి విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మేజర్ పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో బిఆర్ఎస్, టిడిపి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డుల అభ్యర్థులకు ఒక ఓటు సర్పంచ్ అభ్యర్థికి బ్యాట్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చిన్నబ్బాయి విసృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధూపాటి భద్రరాజు, సరికొండ శ్రీనివాసరాజు, దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మొక్క సత్యనారాయణ, కొమ్మినేని సత్యనారాయణ, గుండ్ల వెంకటేశ్వర్లు, తెల్లూరు రఘు, బొడ్డు రామకృష్ణ, పెరి కిట్టు తదితరుల పాల్గొన్నారు.

## జర్నలిస్టులను మద్దతు కోరిన స్వతంత్ర అభ్యర్థి రోబో



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మేజరర్ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్.మెహరాజ్(రోబో) ఆదివారం తల్లాడ జర్నలిస్టులను మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన వారితో కలిసి తన ఎన్నికల గుర్తు పుట్బాల్‌కు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పంచాయతీ ఎన్నికల్లో తన గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. అన్ని వర్గాల ప్రజల తనకు ఓటు వేసేందుకు అనుకూలంగా ఉన్నారని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తల్లాడ జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గోడ్ల నర్సింహారావు, పగిడిపల్లి లాజరు, గొల్లమందల ప్రేమ్‌కుమార్, కొత్తపల్లి విజయ్ తదతరులు పాల్గొన్నారు.

## ఉసర్పంచ్‌లుగా షాభాషా, రామిరెడ్డి ఎన్నిక





**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల కేంద్రం ఎర్రుపాలెం ఉపసర్పంచ్‌గా షేక్.షాభాషా, బనిగండ్లపాడు ఉపసర్పంచ్‌గా వేమిరెడ్డి రామిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 11న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి వార్డు సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించారు. ఈసందర్భంగా షాభాషా, రామిరెడ్డి మాట్లాడుతూ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానులుగా మండలంలో పార్టీ అభివృద్ధి కోసం తాము పనిచేస్తున్నామని, పార్టీ తమను గుర్తించి ఉపసర్పంచ్‌లుగా ఎన్నిక చేసినందుకు పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన డిప్యూటి సిఎం భట్టివిక్రమార్కకు, మండల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు నంద్రు అశ్విని, జయరాజులకు అభినందనలు తెలిపారు.

## ప్రచారంలో ముందున్న కాంగ్రెస్



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా అధికార పార్టీ కాంగ్రెస్ గ్రామీణ ప్రాంతాలలో ముందంజలో ఉంది. పెద్ద కోరుకొండి, తెలగవరం, మర్లపాడు, రఘునాథగూడెం, లక్ష్మీ పురం, ఎర్రబోయినపల్లి , ఓబుల్ రావు బంజర్, పేరువంచ, ముగ్గు వెంకటాపురం తదితర గ్రామాలలో దాంతోపాటు ఎస్సీ, ఎస్టీ ,బీసీ, స్థానాల్లో కూడా ముందంజలో ఉంది చివరికి ఓటరు మనసు ఎవరు గెలుస్తారో ఏమో తెలుసుకోవాల్సి ఉంది.

## గ్రామాన్ని ఆదర్శంగా ఉంచుతా..



**ప్రజాపక్షం/కల్లూరు:** మండల పరిధిలోని లింగాల, చెన్నూరు, ముచ్చవరం, ఎర్రబోయినపల్లి, మర్లపాడు గ్రామాల కాంగ్రెస్ అభ్యర్థులు పంచాయతీ ఎన్నికల్లో గెలిస్తే గ్రామాలను అభివృద్ధి పథంలో ఉంచుతూ మండలంలో ఆదర్శంగా ఉంచుతానని అభ్యర్థులు శిరసాని జములయ్య, బీరవల్లి దిద్దాలు, పోటు అర్జున్ రావు, శీలం కోటేశ్వరి, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, బట్టి సహాయ సహకారాలతో గ్రామాలను అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీలు ఇస్తున్నారు. రాబోయే రోజుల్లో 5 సంవత్సరాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీలు ఇస్తున్నారు.

# మలిదశ పోలింగ్ ప్రశాంతం

- జిల్లాలో 82.65 శాతం శాతం ఓటింగ్
- అత్యధికంగా అశ్వారావుపేట, అత్యల్పంగా చుంచుపల్లి
- ఓటు వేసిన ఎంఎల్ఎ కూనంనేని
- పటిష్ట బందోబస్తు





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం జరిగిన మలివిడతలో జిల్లా వ్యాప్తంగా 82.65 శాతం ఓటింగ్ నమోదైంది. 156 గ్రామ పంచాయితీలకు గానూ 16 ఏకగ్రీవం కావండతో, మరో ఇతర కారణాలతో 138 జిపిలకు, 1123 వార్డులకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగాయి. అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, ములకలపల్లి, పాల్వంచ మండలాల్లో ఈ ఎన్నికల ప్రక్రియ సాగింది. జిల్లాలోని అత్యధికంగా అశ్వారావుపేట మండలంలో 87.85 శాతం అత్యల్పంగా చుంచుపల్లి మండలంలో 66.19 శాతం ఓట్లు పోలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 196395 మంది ఓటర్లు ఉండగా, 162323 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. తొలివిడతతో పోలిస్తే మలి విడతలో 10.86 శాతం పోలింగ్ అదనంగా జరిగింది. ఎన్నికల సరళిని జిల్లా కలెక్టర్, ఎస్‌పి రోహిత్ రాజ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, సాధారణ ఎన్నికల పరిశీలకులు విశ్వేశ్వరెడ్డి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వికలాంగులు, వద్ధుల కోసం వీల్ చైర్లు ఏర్పాటు చేశారు. ఆరోగ్య శిబిరాలు అందుబాటులో ఉంచారు. మౌళిక సదుపాయాలు కల్పించారు. మహిళలు, వయో వృద్ధుల కోసం ప్రత్యేక సదుపాయాల కల్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కూనంనేని ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు అసౌకర్యానికి గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గట్టిబందోబస్తు నిర్వహించాలని సూచించారు.

### రెండో దశ ఎన్నికల్లో మండలాల వారీగా వివరాలు

| | | |
|---|---|---|
| 1.అన్నపురెడ్డిపల్లి | 12665(14878) | 85.13 శాతం |
| 2. అశ్వారావుపేట | 26239(29867) | 87.85 శాతం |
| 3. చంద్రుగొండ | 18810(21891) | 85.93 శాతం |
| 4. చుంచుపల్లి | 23964(36204) | 66.19 శాతం |
| 5. దమ్మపేట | 36164(42184) | 85.73 శాతం |
| 6. ములకలపల్లి | 22401(25870) | 86.59 శాతం |
| 7. పాల్వంచ | 22080(25501) | 86.58 శాతం |
| **మొత్తం** | **1,62,323(1,96,395)** | **82.65 శాతం** |

# సారపాక పంచాయతీలో అధికార దుర్వినియోగం

**సర్పంచ్ అభ్యర్థి ధరావత్ చందునాయక్**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సారపాక గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణలో అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడినారని సారపాక మాజీ సర్పంచ్, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ధరావత్ చందునాయక్ ఆరోపించారు. ఆదివారం స్థానిక వాసవి కళ్యాణ మండలంలో విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన జరిగిన సారపాక గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించి, మధ్యాహ్నం 1గంటకు ఎన్నికలు ఓటింగ్ అయిపోయాక అభ్యర్థులను, కానీ పోలింగ్ ఎజెంటులను కానీ పిలవకుండా బాక్సులకు సీలు వేయకుండా, సుమారు మధ్యాహ్నం 5గంటల వరకు ఓటింగ్ బాక్సలను పోలింగ్ బూత్‌లలో ఉంచి, కనీసం వాటిని స్ట్రాంగ్ రూమ్‌లలో కూడా భద్రపరచలేదని ఆరోపించారు. ఐటిసి కళాభారతిలో పెట్టి అభ్యర్థుల సమక్షంలో బాక్సలను తేరవకుండా ముందుగానే బాక్సలను హాల్‌లో ఉంచారని, వార్డు సభ్యుల ఓటింగ్ కౌటింగ్‌లో ఒక్కో వార్డులో 50 నుండి 125 వరకు స్వస్థిక్ ఓటు ముద్ర వేయని ఖాళీ పేపర్లు బాక్సలలో పడేశారని, ఇలా ఖాళీ బ్యాలెట్ సంఖ్య సుమారు 2950 వరకు వున్నాయని అన్ని వార్డులు కలిపి అని ఆరోపించారు. దీన్ని బట్టి సర్పంచ్ ఓట్లను వేసుకొని, ఖాళీ వార్డు సభ్యుల బ్యాలెట్‌లను బాక్సలో పడేశారని ఆరోపించారు. ఇలా 36 బూత్‌లలో జరిగిందని, బ్యాలెట్ సీరియల్ నంబర్‌ను పాటించమని అడిగిన కూడా రిటర్నింగ్ అధికారి స్పందిచలేదన్నారు. దీనిపై జిల్లా సబ్ డివిజనల్ ఎన్నికల అధికారి ఫిర్యాదుకు చేసి, పూర్తి వివరాలను వారికి అందించామని, దీనిపై న్యాయ పోరాటం విషయంలో ఎక్కడ రాజీ పడను అని తెలిపారు. ఇక నుండి నిత్యం ప్రజలతో వుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి 24గంటలకు ప్రజలకు అందుబాటులో ఇంటి దగ్గర, బంక్ దగ్గర వుంటానని గ్రామ ప్రజలకు తెలుపుతున్నానని అన్నారు. అదే విధంగా ఐటిసి కంపెనీలో జరుగుతున్న శ్రమ దోపిడీని అరికట్టడానికి ఈ నెలలో సుమారు 3నుండి 4వేల మందితో యువకుల కోసం మీటింగ్ పెట్టి కంపెనీలో వ్యాపారంగా మారిని క్యాజువల్ నియమకం, పర్మినెంట్ పోస్టులతో జరుగుతున్న వేలాపాటల విషయంలో ప్రజలలో చైతన్యాన్ని తెచ్చి కంపెనీని ప్రక్షాళన చేసి పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉపాధి అవకాశాలు దక్కేలాగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. త్వరలో అందరు గ్రామ పంచాయితీలో ఇంటి నెంబర్లు లేని వాళ్ళు పంచాయితీ కార్యదర్శికి దరఖాస్తులు ఇచ్చి రశీదు తీసుకోవాలని, ఎవనికి ఎటువంటి డబ్బులు ఇవ్వకూడదని, ఎవరైనా వాటి విషయంలో డబ్బులు అడిగితే ఏసీబీ అధికారులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. వారం రోజుల్లో ఇంటి నెంబర్లు కేటాయింపు జరగకపోతే దరఖాస్తులు పెట్టిన వాళ్ళు అందరు తనకు వచ్చి కలిస్తే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వేల మందికి ఇంటి పన్నులు ఇచ్చేలా నేను కృషి చేస్తానని అన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- సాదరంగా ఆహ్వానించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర
- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై మాజీ ఎంఎల్ఏ సన్నాహాలు



**ప్రజాపక్షం/ఇల్లందు:** బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు చేరారు. ఆదివారం ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్య దళ్‌సింగ్ నాయక్, బేతంపూడి సొసైటీ ఛైర్మన్ లక్కినేని సురేందర్‌రావులు గులాబీ కండువాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ మోసపూరితంగా మాట్లాడారు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న ప్రజలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులందరూ సమిష్టిగా పని చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 39 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఆటుపోట్లు ఎదుర్కొంటూ, గెలుపు ఓటమిలను అధిక మిస్తూ కాంగ్రెస్ అధిష్టానం బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేసిన భూక్య దళ్‌సింగ్ నాయక్ బిఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషకరమని తెలిపారు. అలాగే బేతంపూడి సోసైటీ ఛైర్మన్ లక్కినేని సురేందర్‌రావు సొంత గూటికి చేరడం కేటీఆర్, పార్టీ అధిష్టానం సంతోషకం వ్యక్తం చేశారు. అందరూ కలిసికట్టుగా పని చేసి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు, పార్టీ ముఖ్య నాయకులకు తెలిపారు. అనంతరం మాజీ ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు మాత్రమే ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఫ్రీ బస్సు తప్ప వేరే గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్, బొమ్మెర్ల వరప్రసాద్, బానోత్ హర్సింగ్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, బానోత్ రామ నాయక్, బానోత్ కిషన్ నాయక్, జాలాది అప్పారావు, భూక్యా లాలు నాయక్, సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా ఫలితాలు




**ప్రజాపక్షం/చంద్రుగొండ:** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ముందంజలో నిలువగా బిఆర్ఎస్ కూటమి బలపరిచిన అభ్యర్థులు ఆశించిన స్దాయిలో ఫలితం లభించలేదు. మద్దుకూరు గ్రామంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై బిఆర్ఎస్ కూటమి అభ్యర్థి కొడియం కృష్ణవేణి 570 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రావికంపాడులో కూటమి అభ్యర్థిపై కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి భూక్య సరిత 375 ఓట్లతో గెలుపొందారు. గానుగపాడులో కూటమి అభ్యర్థిపై కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కుంజా వెంకటేశ్వర్లు 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దామరచర్ల గ్రామంలో బిఆర్ఎస్ కూటమి అభ్యర్థిపై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోతిన్ని సావిత్రి 445 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గుర్రాయిగూడెం గ్రామంలో సిపిఎం అభ్యర్థిపై కూటమి అభ్యర్థి పద్దం రమేష్ 25 ఓట్లతో గెలుపొందారు. రేపల్లెవాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇర్పా స్రవంతి 60 ఓట్లతో గెలుపొందారు. వెంకటాయతండాలో కూటమి అభ్యర్థిపై కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మాలోత్ పద్మ 300 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సీతాయిగూడెంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై సిపిఐ పార్టీ బలపరిచిన పిట్టల రామ లక్ష్మయ్య 12 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తుంగారం బిఆర్ఎస్, చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ గెలిచారు. మిగిలిన గ్రామ పంచాయితీలకు రిజల్ట్ రావాల్సి ఉంది.

## బిజెపి పార్టీని ఆదరించండి



**ప్రజాపక్షం/ తల్లాడ :** ఖమ్మం జిల్లా తల్లాడ మేజర్ పంచాయతీలోని పలు వార్డులకు సర్పంచ్ అభ్యర్థికి సంబంధించిన ప్రచారంలో శనివారం బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు తాంద్ర వినోద్‌రావు తల్లాడ మండల అధ్యక్షులు చల్ల నాగులుతో కలిసి పాల్గొన్నారు. తల్లాడ పంచాయతీలోని 5వ వార్డులోని వేము రజితను గెలిపించాలని విద్యావంతులకు పట్టం కడితే పంచాయతీ అభివృద్ధికి ఎంతో దోహదపడుతాయని పలు వార్డుల్లో అభ్యర్థుల విజయం కాంక్షిస్తూ ఓటర్లను ఓట్ల అభ్యర్థించారు. గడగడపకు పంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధుల కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతాయని తెలిపారు. ప్రస్తుతం రేషన్ దుకాణాల నుంచి అందుతున్న రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వాల్లో నడిచే పలు పథకాలు కేంద్ర ప్రభుత్వం నిధులతో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు తమ పేరును ప్రస్తావిస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులకు గెలిపించి పంచాయతీల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్,, పార్టీ ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్, వేము రజిత, కార్యదర్శి చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, సంగీతం సాయిచంద్, పులి వెంకటేశ్వర్లు, చౌడా నాగేశ్వరరావు, నర్సింహారావు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## తొమ్మిది సర్పంచ్ స్థానాల్లో బిఆర్ఎస్ గెలుపు

-అశ్వాపురం మండలంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలో బిఆర్ఎస్ ఘన విజయంసాధించింది. మొండికుంట, గొందిగూడెం, నెల్లిపాక, గొల్లగూడెం, కళ్యాణపురం, ఎలకలగూడెం, చింతిర్యాల కాలనీ, ఆనందపురం, జగ్గారం గ్రామాల్లో బిఆర్ఎస మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. 9 గ్రామాల సర్పంచుల విజయంతో మండల రాజకీయాల్లో బిఆర్ఎస్ జోరు కొనసాగుతోంది. ఈ విజయానికి గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు చేసిన కృషి ప్రధాన కారణమని పార్టీ నేతలు తెలిపారు. ఇంటింటి ప్రచారం, బూత్ స్థాయి సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం ద్వారా ప్రజల మద్దతు కూడగట్టారు. రైతు బంధు, దళితబంధు, రైతు భీమా, ఆసరా పింఛన్లు వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు కీలక పాత్ర పోషించారు.

## అన్నపురెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా అఖిలపక్షం అభ్యర్థి లాకవత్ లక్ష్మీ



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి గ్రామం స్థానిక సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ద్విముఖ పోటీ నెలకొంది. సర్పంచ్ పీఠం ఎవరికి దక్కేను. అధికార పార్టీకి అఖిలపక్షానిక అంటూ గ్రామంలో ఉత్కంఠత నెలకొంది. ఇదిలా ఉంటే అసలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎటువైపు అనేది మరొక ప్రశ్నగా మిగిలిపోయింది. వివరాలకు వెళితే అన్నపురెడ్డిపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల పోరులో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి సర్పంచ్ అభ్యర్థి పోటీలో ఉండగా, మండల పార్టీ నాయకులలో సమన్వయం లేకపోవడం వలన ఒకే వర్గానికి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా బోడా పద్మను బరిలో ఉంచి ఒంటరి పోరాటం చేయవలసి వచ్చింది. ఆదివారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఫలితాలు విడుదల అయ్యాయి. అఖిలపక్షం బలపరిచిన లకావత్ లక్ష్మి తన ప్రత్యర్థి బోడా పద్మపై 879 ఓట్ల మెజార్టితో విజయం సాధించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు పెద్దలకు నాయకులకు యువతకు కృతజ్ఞత తెలియజేస్తూ ఆధ్యాత్మిక విద్యావేత్త మారగాని శ్రీనివాసరావు సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధికి తన వంతు సేవలందిస్తానని తెలిపారు.